రాజకీయాలకు వన్నె తెచ్చిన జగ్జీవన్‌రామ్

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- పలుచోట్ల ఘనంగా నివాళులు

తాడేపల్లిరూరల్: భారతదేశంలో రాజకీయాలకు వన్నె తెచ్చిన మహానేత బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం నగర పాలక సంస్థ పరిధిలోని మంగళగిరి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. మంగళగిరిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలోను, మంగళగిరి కొత్త బస్టాండ్, నవులూరులో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడుగా, భారత తొలి ఉప ప్రధానిగా పనిచేశారని, ఆయన జీవితం ప్రస్తుత నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమాల్లో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకురాలు మల్లవరపు సుధారాణి, ఈపూరి ఆదాం, ఆదాం, కట్టిపోగు ఉదయభాస్కర్, బుల్లా రాజారావు, కె.కుమార్, శృంగారపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద వైస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, గృహ సారథుల జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజులు హాజరై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు మేకా వెంకటరామిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మేడా వెంకటేశ్వరరావు, తాడేపల్లి పట్టణ బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు బత్తుల దాసు, సయ్యద్ రసూల్, గోపి, ప్రభాకర్, ఎస్టీ విభాగం అధ్యక్షులు బాలసాని అనిల్, ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి చిలకోటి శ్రీనివాస మధు, రైతు విభాగం అధ్యక్షులు బందాపు రుక్మాంగరెడ్డి, మాజీ కౌన్సిలర్ రోజా అంబారావు తదితరులు పాల్గొన్నారు.


నవులూరులో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

పేదల పెన్నిధి బాబూ జగ్జీవన్‌రామ్

ఫిరంగిపురం: పేదలపాలిట పెన్నిధి బాబూ జగ్జీవన్‌రామ్ అని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉపప్రధాని, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, సర్పంచులు మేడా బాబు, డి.మెల్కియా, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, డి.సురేష్, పాలపాటి రఘు, వి.రాము, చేవూరి రామమోహన్‌రెడ్డి, పి.చిన్న, ఆర్.రంజన్ బాబు, డి.నరేంద్రకుమార్, సాల్మన్, వెంకటేష్, టి.డేవిడ్, వి.వీరయ్యలు పాల్గొన్నారు.


ఫిరంగిపురంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు


దుగ్గిరాల ఎంపీడీఓ ఆఫీసులో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేం

తాడికొండ: భారత ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా వివిధ హోదాలలో దేశానికి బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం తాడికొండలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ భవన సముదాయం వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉండవల్లి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి తోకల నరసింహారావు, శృంగారపాటి సందీప్, ఎస్సీ సెల్, యువజన విభాగం మండల అధ్యక్షులు బోడపాటి ధర్మరాజు, ఆళ్ల హనుమంతరావు, బాకి వెంకటస్వామి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదపరిమి గ్రామంలో...

తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలలో భాగంగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు కొప్పుల శేషగిరిరావు, శృంగారపాటి సందీప్, మండల జేసీఎస్ కన్వీనర్ బండి ప్రసాద్, ఆరేపల్లి జోజి, రమణారెడ్డి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోదరుడు నంబూరు రఘునాధరావు, రైతు విభాగం నాయకులు అక్కల లక్ష్మీనారాయణరెడ్డి, గొల్లపూడి మహేష్, కావూరి గోపీ, మున్నంగి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెదపరిమిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కత్తెర

రీసర్వే పనులు పరిశీలించిన స్పెషల్ కమిషనర్


సర్వే అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న స్పెషల్ కమిషనర్ సిరి

మేడికొండూరు: భూ రీ సర్వే కార్యక్రమం భూ హక్కుదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భూ రీ సర్వే స్పెషల్ కమిషనర్ సిరి అన్నారు. మండలంలోని వెలవర్తిపాడు గ్రామంలో గురువారం స్పెషల్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా గ్రామకంఠం భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలోపు భూ రీసర్వే పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణ్‌రావు, విస్తరణాధికారి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: మంగళగిరి రూరల్ పరిధిలోని నిడమర్రు గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన కొలకలూరి నవీన్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) రూ.20 ఆర్థిక సాయం ప్రకటించారు. వైస్సార్ సీపీ నాయకులు కల్వకొల్లు నాగరాజు, కాటా బుల్లబ్బాయిలు ఆ మొత్తాన్ని బాధితుడికి గురువాం అందజేశారు. వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసినందుకు ఎమ్మెల్యే ఆర్కేకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

క్లుప్తంగా

తాడికొండ మార్కెట్ యార్డు చైర్మన్‌గా చిమటా


యార్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న చిమటా పూర్ణచంద్రరావు

తాడికొండ: తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా ముక్కామల గ్రామానికి చెందిన చిమటా పూర్ణచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా బోయపాటి సాంబశివరావు, 12 మంది డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా తాడికొండ సర్పంచ్ తోకల సరోజినీ, సొసైటీ చైర్మన్ వంగా పోలారెడ్డి పలువురు అధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 09వ తేదీన పాలకవర్గం ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయగా తిరిగి వెంటనే దానిని రద్దుచేసినట్లు ప్రకటించింది. పాలకవర్గం కోర్టును ఆశ్రయించగా తిరిగి ఇదే పాలకవర్గం కొనసాగించేందుకు కోర్టులో ప్రభుత్వం తరుపు న్యాయవాది అవిడవిట్ దాఖలు చేయడంతో వీరినే కొనసాగించేలా తీర్పు వచ్చింది. దీంతో గురువారం నూతన పాలకవర్గం కొలువు దీరింది. నూతన చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, పాలకవర్గ సభ్యులను తాడికొండ యార్డు మాజీ వైస్ చైర్మన్ భీమవరపు బ్రహ్మారెడ్డి, తాడికొండ ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, తుళ్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకటశివారెడ్డి, ముక్కామల సర్పంచ్ చిమటా పూర్ణచంద్రరావు, భీమవరపు శ్రీనివాసరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి తోకల నరసింహారావు, గునుగునూరి సాంబిరెడ్డి, కొల్లికొండ వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి రజిని, గ్రేడ్-3 సెక్రటరీ ప్రభారాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఫిరంగిపురం: ఓ మోటారు సైకిల్‌ను మరో మోటారు సైకిల్ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన ఫిరంగిపురం శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కండ్రిక గ్రామానికి చెందిన కె.సాంబశివరావు తన మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తూ ఫిరంగిపురం శివారులోని గోకుల్ టీస్టాల్ వైపునకు తిప్పుతుండగా వెనుక నుంచి మరో మోటారు సైకిల్‌పై వస్తున్న సునీల్‌కు తగిలింది. ఇద్దరు యువకులు కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేసి వారిని చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: వ్యక్తి ఆత్మహత్యపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. గోరంట్లకు చెందిన కోటి కృష్ణారెడ్డి(35) విద్యానగర్‌లో ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మానసికంగా కుంగిపోయాడు. గురువారం విద్యానగర్‌లోని కార్యాలయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులుమృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి



పట్నంబజారు: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆ విభాగ డీఎస్పీ ఎం.బాలసుందరరావు చెప్పారు. నగరంలోని భాష్యం పాఠశాల వద్ద గురువారం సాయంత్రం విద్యార్థులకు ట్రాఫిక్ వెస్ట్ సీఐ అక్కేశ్వరరావు నేతృత్వంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్‌కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుందరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో సీఐ అక్కేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు మాదిగ విద్యార్థులకు ప్రోత్సాహకాల ప్రదానం

నెహ్రూనగర్: ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ప్రతిభ కనపరిచిన మాదిగ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు అసోసియేషన్ గౌరవ సలహాదారు సీహెచ్. బాలస్వామి తెలియపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో టాపర్లుగా నిలిచిన వారికి ఈ నెల 8న సాయంత్రం 4 గంటలకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. అంబేడ్కర్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన మాదిగ విద్యార్థులకు రూ.50వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.30వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.20వేలు, 13 ఉమ్మడి జిల్లాల్లో టాపర్లుగా నిలిచిన వారికి రూ.10వేలు చొప్పున బహుమతుల్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లెపోగు రవిరాజు పాల్గొన్నారు.

బైపాస్ మాదిరిగా ఉపయోగపడుతుంది

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)

తాడేపల్లిరూరల్ : గుంటూరు చానల్‌పై నిర్మిస్తున్న బీటీ రోడ్డు స్థానిక ప్రజలకే కాకుండా అమరావతి రోడ్డులో ప్రయాణం కొనసాగించే వారికి కూడా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అన్నారు. గురువారం ఉండవల్లిలోని గుంటూరు చానల్ కరకట్టపై నిర్మిస్తున్న రహదారి పనులను డీఈ కృష్ణారెడ్డితో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మంగళగిరి ప్రకాశం బ్యారేజ్, పాత జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ ఒకవైపు రోడ్డు నిర్మాణం చేస్తున్నామని త్వరలోనే గుంటూరు చానల్‌పై అన్ని అనుమతులతో నులకపేట వద్ద పాత జాతీయ రహదారి కలిసే విధంగా రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉండవల్లి నాలుగు రోడ్ల సెంటర్‌లో ట్రాఫిక్ నిలిచిపోతే ఈ రహదారి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని, రైతులు కూడా తమ పంటలను మార్కెట్‌కు తరలిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేటాయించిన ప్రత్యేక నిధుల నుంచి ఈ రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ తాడేపల్లి గృహసారథుల జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు దంటు బాలాజీరెడ్డి, బుర్రముక్కు భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

బాలిక, బాలుడి ప్రేమాయణం

- గర్భం దాల్చిన బాలిక
- పెళ్లికి నిరాకరించిన బాలుడి తల్లిదండ్రులు
- పోలీస్‌స్టేషన్ వద్ద ఇరువర్గాల తల్లిదండ్రుల మంతనాలు
- కేసు పెట్టేందుకు నిరాకరణ
- కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

తాడేపల్లిరూరల్: వడ్డేశ్వరంలో చదువుకుంటున్న ఓ బాలికను అదే ప్రాంతంలో చదువు మానేసి ఖాళీగా ఉన్న ఓ బాలుడు ప్రేమిస్తున్నానంటూ వెంటబడి ఆ బాలికతో శారీరకంగా కలవడంతో ఆ బాలిక గర్భం దాల్చిన సంఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై రెండు రోజుల నుంచి బాలికను వివాహం చేసుకోవాలంటూ చర్చలు జరగడం, కొంతమంది పోలీస్‌స్టేషన్‌కు వ్యవహారం రానీయకుండా అడ్డుకున్నారు. బాలుడి తల్లిదండ్రులు పెళ్లిచేయబోమని అనడంతో ఎట్టకేలకు బాలిక తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసులకు జరిగిన విషయం చెప్పి కేసు వద్దని, పెళ్లి చేయాలంటూ కోరారు. పోలీసులు మాత్రం మైనర్ పిల్లలకు వివాహం ఎలా చేస్తాం అంటూ బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, గర్భం దాల్చిన ఆ బాలికను ఆసుపత్రికి పంపారు. అనంతరం బాలుడిపై కేసు నమోదు చేశారు. బాలుడి తల్లిదండ్రులు కేసు నమోదు అయిందన్న విషయం తెలుసుకున్న అనంతరం బాలుడిని దూర ప్రాంతానికి పంపివేశారు. పోలీసులు తమదైన శైలిలో బాలుడి తల్లిదండ్రులను విచారణ చేయడంతో ఉదయం తీసుకువస్తామని పోలీసులకు హామీ ఇచ్చారు. జరిగిన ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు.

పారదర్శకంగా ప్రభుత్వ సేవలు


కుంచనపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే


పత్రాలు అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ


విశదలలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి

- జగనన్న సురక్షకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)

తాడేపల్లిరూరల్: కుల, మత, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం నగర పాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో 1,2,3, సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి లంచాలకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నారని, దానిలో భాగంగా ప్రతి వార్డు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆ సచివాలయ పరిధిలో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని పేదలందరికి మంచి చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హత ఉండి కూడా చిన్న చిన్న కారణాల వల్ల లబ్ధి పొందని వారందరికీ మేలు చేకూరుస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా నెల రోజులపాటు కార్యక్రమం జరుగుతుంద న్నారు. 11 రకాల సేవలను ఎటువంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్‌ప్రసాద్, ఈఓపీఆర్డీ శ్రీనివాస్ నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, కాపరౌతు భాస్కరరావు, దానబోయిన నాగయ్య, పలగాని కోటేశ్వరరావు, తాడేకోరు రమేష్‌బాబు, అన్నపురెడ్డి బ్రహ్మర్గన రెడ్డి, షేక్ షఫీ, షేక్ గౌస్ తదితరులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో....

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను తెలుసుకుని రెండే రెండు పేజీల మేనిఫెస్టో విడుదల చేసి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తున్నారని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. కుంచనపల్లిలో కూడా గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉండగా ప్రజలకు ఇచ్చిన హామీ ఒక్కటి కూడా అమలు చేయని వారు తమ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పి రెండో సారి కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. ఒక్క కుంచనపల్లి ప్రాంతంలోనే 2059 ఇళ్లను వారం రోజులపాటు సర్వే నిర్వహించారని, ఆ సర్వేలో 190 మందికి మాత్రమే దరఖాస్తులు అవసరమైనట్లు గుర్తించారని, వారందరికి కూడా జగనన్న సురక్ష పథకంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వలంటీర్లు వారి ఇంటికి వచ్చి అందజేస్తారని తెలిపారు. తాడేపల్లి తహసీల్దార్ ఎం.నాగిరెడ్డి, డీఈ రెహమాన్, ఎలక్ట్రికల్ ఏఈ నాగమల్లేశ్వరరావు, తాడేపల్లి రూరల్ పట్టణ గృహసారథుల జేసీఎస్ కన్వీనర్లు మున్నంగి వివేకానందరెడ్డి, ఈదులమూడి డేవిడ్‌రాజు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, సెక్రటరి గోపాలరావు, సచివాలయకన్వీనర్లు చాగంటి రాజశేఖరరెడ్డి, నల్లపు రాంబాబు, తడవర్తి నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ కుంచనపల్లి కన్వీనర్ మిరియాల రాంబాబు, మాజీ సర్పంచ్ గడ్డం చిలకయ్య, కాపుసంఘం నాయకులు అమరా నాగయ్య, కమ్మిశెట్టి శివనాగేశ్వరరావు, దొంతిరెడ్డి తిరుమలరెడ్డి, నల్లపు డేవిడ్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు మంజూరు

ఫిరంగిపురం: అర్హతే ప్రామాణికంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వేములూరిపాడు సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్‌కుమార్ హాజరయ్యారు. బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కత్తెర మాట్లాడుతూ అర్హులైన వారికి పథకాలు అందకుంటే సిబ్బంది, వలంటీర్లు గుర్తించి వారికి సంక్షేమ చేరువయ్యేలా కృషిచేస్తున్నారన్నారు. ఆదాయ, కుల, రేషన్ కార్డు కోసం, కౌలు రైతు కార్డుల కోసం 1008 మంది నమోదు చేసుకోగా వారిలో 932 మందికి పత్రాలు అందజేశారు. ఎంతో శ్రమించి పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది, కార్యదర్శులను ఆయన అభినందించారు. నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, సర్పంచ్ కె.చిన్న, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ హబీబుల్లా, ఎంపీటీసీ సభ్యురాలు ఎ.అనూరాధ, చిట్టా అంజిరెడ్డి, సుభాని, పి.మరియబాబు, డి.సురేష్, కె.ఆనంద్, సాలే నాగరాజు, ఏ.రత్నం, కమలారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజారమేష్ రామ్మోహన్, సూపరింటెండెంట్ రవికుమార్, వ్యవసాయశాఖ డీ.ఎ.ఎస్. వెంకటేశ్వరరావు, కార్యదర్శులు ఏకే.బాబు, మధు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వేమవరంలో: మండలంలోని వేమవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి మండాల వెంకటశివరామిరెడ్డి పాల్గొన్నారు. 676 మంది దరఖాస్తులు అందించగా వారిలో 657మందికి పలురకాల పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మున్నంగి శివకుమారి, ఎం.సుధాకరరెడ్డి, కార్యదర్శి బీ.ఆర్కేమూర్తి, పలుశాఖల అధికారులు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను చేరవేసి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ అన్నారు. గురువారం దుగ్గిరాల గ్రామ పరిధిలోని 1, 2 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఎంపీపీ, జెడ్పీటీసీలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లేశ్వరి, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, దుగ్గిరాల సర్పంచ్ బాణావత్ ఖుషీబాయి, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, మండల కన్వీనర్ వెంకటరత్నం, గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, సెక్రటరి రామలింగేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన

తాడేపల్లిరూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై గురువారం నులకపేటలో గృహసారథుల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను తెలుసుకోవడం, ఇతర ధ్రువీకరణ పత్రాలు అవసరమైనచో వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌వో షణ్ముఖ్, వైఎస్సార్ సీపీ నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం కన్వీనర్ ముదిగొండ ప్రకాష్, జిల్లా కార్యదర్శి జీలగ పెదగాలయ్య, సచివాలయాల కన్వీనర్లు బొందలపాటి శ్యామ్, ఎనుముల అరుణ, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మేడికొండూరు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని విశదల గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి రుసుం చెల్లించే పనిలేకుండానే ఉచితంగా ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వంశీకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ నాసర్‌వలి అబ్బాస్, ఎంపీడీఓ కె ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పొన్నెకల్లు(తాడికొండ): అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమం ఏ కారణం చేతనైనా అందడం లేదనే లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వం సంక్షేమాన్ని అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. గురువారం తాడికొండ మండలం పొన్నెకల్లు, తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అందిన సేవలను అడిగి తెలుసుకొని పత్రాలు అందజేశారు. పొన్నెకల్లు గ్రామ సర్పంచ్ నూకతోటి మేరిమ్మ, జేసీఎస్ కన్వీనర్లు తాళ్ళ శ్రీనివాసరెడ్డి, బండి ప్రసాద్, తుళ్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చుండు వెంకటరెడ్డి, కొప్పుల శేషగిరిరావు, మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవోలు అత్తోట దీప్తి, బి శివన్నారాయణ, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ఎన్నికల విధానంపై అవగాహన

6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హనుమంతరావు



విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హనుమంతరావు, పాఠశాల యాజమాన్యం

తాడేపల్లిరూరల్: విద్యార్థి దశలోనే నాయకులను ఎన్నుకోవడం ద్వారా ఎన్నికలపై అవగాహన ఉంటుందని ఆరో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పి.వి. హనుమంతరావు అన్నారు. గురువారం నగర పాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు గ్రామంలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో ఇన్వెస్టర్స్ సెర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పి.వి.హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించిన విధంగానే ఈ పాఠశాలలో కూడా విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం సరైన విధానమని అన్నారు. విద్యార్థులకు ఎవరు సమర్థులైన నాయకుడో అంచనా వేసుకునే స్థాయికి ఎదుగుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణం స్వీకారం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జాన్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నాయకులను పార్లమెంటరీ విధానంలో ఎన్నుకోవడం వల్ల విద్యార్థి దశ నుంచి వారికి తమ నాయకుడిని ఎన్నుకునే విధానం అలవాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల పిన్సిపల్ రెవ.సిస్టర్ జ్ఞాన సౌందరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

తాడేపల్లిరూరల్: మంగళగిరి పట్టణ పరిధిలోని శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమం ప్రతినిధి నందం జోగేంద్ర చక్రవర్తి మాట్లాడుతూ సీపీఎం సీనియర్ నాయకుడు ఏటుకూరి గంగాధరరావు మూడో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నాగసరోజ, గౌతమ్‌సాయిలు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు.